తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
శుక్రవారం 25-5-2024
పేజీలు :8



# విద్యావంతుడు,ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించండి.

## మాజీ మంత్రి హరీష్ రావు.



**సత్తుపల్లి మే 24 (ప్రజా జ్యోతి) ఆర్. సి:** విద్యావంతుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడే వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని మాజీ మంత్రి హరీష్ రావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన శు క్రవారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ గులాబీ పార్టీ ఆవిర్భావం జరిగిన దగ్గర నుంచి ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తూ వస్తుందని అదే స్ఫూర్తితో

మిగతా 3లో



# గొర్రెల యూనిట్లకు గుడ్ బై

సంగారెడ్డి, మే 24 : గొర్రెల యూనిట్ల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం పక్కన పెట్టినట్టు తెలుస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో గతంలో గొర్రెల యూనిట్ల కోసం గొర్రెల కాపరులు తమ వాటాగా చెల్లించిన డబ్బులను తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఒక లబ్ధిదారుడికి వాటా డబ్బులు వాపస్ చేసిన జిల్లా యంత్రాంగం మిగిలినవారికి కూడా తిరిగి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

**2017లో పథకం ప్రారంభం**

గొర్రెల కాపరుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం 2017లో గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం ప్రారంభించింది. యూనిట్ ధర రూ.1.25 లక్షలుగా నిర్ణయించి, లబ్ధిదారుడి వాటాగా రూ.31,250 చెల్లిస్తే ిగిలినది ప్రభుత్వం సబ్సిడీగా భరించి గొర్రెలను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్‌లో 20 మేలుజాతి గొర్రెలు, ఓ పొట్టేలును అందజేసింది. తొలి విడతలో సంగారెడ్డి జిల్లాలో 19,203 మంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరయ్యాయి. 2021లో చేపట్టిన రెండో విడతలో జిల్లాలో 10,331 మందికి గొర్రెల యూనిట్లను మంజూరు చేయడానికి ఎంపిక చేశారు. ఈ విడతలో యూనిట్ ధరను రూ.1.75 లక్షలకు పెంచి, లబ్ధిదారుడి వాటాగా రూ.43,750 వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు లబ్ధిదారుల వాటా మొత్తాన్ని డీడీల రూపంలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్నది. ఇలా 5,290 మంది లబ్ధిదారులు గొర్రెల యూనిట్ల కోసం తమ వాటా డబ్బులను చెల్లించారు. కానీ, మూడేళ్లలో వీరిలో 1,422 మందికి మాత్రమే గొర్రెల యూనిట్లను మంజూరు చేశారు. మిగిలిన 3,868 మందికి గొర్రెలు ఇవ్వలేదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గొర్రెల యూనిట్ల ప?థకంను కొనసాగించకూడదని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. లబ్ధిదారుల వాటా డబ్బులు తిరిగి ఇచ్చేయాలని సూచించినట్టు తెలిసింది.

**3,868 మందికి చెల్లింపులు**

గొర్రెల యూనిట్లు మంజూరు కాని 3,868 మందికి తమ వాటా డబ్బులు వాపస్ చేసేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. తమ వాటా డబ్బులు ఇచ్చేయాలని దరఖాస్తు చేసుకున్నవారికి మొదటి ప్రాధాన్యతగా చెల్లింపుల ప్రక్రియను యంత్రాంగం చేపట్టనుంది. ఇప్పటివరకు 1,195 మంది లబ్ధిదారులకు మాత్రమే వాటా డబ్బులు వాపస్ చేయాలని చేసుకున్నారు. వీరిలో ఒకరికి వాటా డబ్బులను అధికారులు తిరిగి ఇచ్చేశారు. మరో 257 మందికి డబ్బులు వాపస్ తిరిగి ఇచ్చేందుకు కసరత్తు ప్రారంభించారు.

# ఈ ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తా.. పాలేరే నా సొంత ఇల్లు



ఖమ్మం, మే 20: "గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా" అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.

# వ్యవసాయ కూలీలకు రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానం అమలు చేయాలి

**యర్రా శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు.**

**కూసుమంచి మే24 ప్రజా జ్యోతి:** రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఉపాధి హామీ చట్టమును పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధి పనులు సంవత్సరానికి ?200 రోజులు కల్పించాలని రెండు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లు కేటాయించాలని రోజుకు 600 చొప్పున కూలి వేతన ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తానన్న వాగ్దానం అమలు చేయాలని నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కూసుమంచి మండలం బోరేను గుట్ట తండా. భగవాన్ తండా. హీరా మాల్ తండా తదితర ప్రాంతాల్లో ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి వాళ్ల సమస్యలు సర్వే చేయడం జరిగింది వారికి పెండింగ్ వేతనాలు ఉన్నాయని మంచినీటి సౌకర్యం కల్పించాలని వేసవి అలవెన్స్ ఇవ్వాలని పనిముట్లు సౌకర్యం కల్పించాలని సర్వేలో వివిధ అంశాలు వెల్లడైనాయి వెంటనే ప్రభుత్వం దగ్గర ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది పనిచేస్తున్నారని వారి కనీస సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధి సమస్యలపై వ్యవసాయ కూలీల సమస్యలపై జూన్ నెల ఆరో తేదీన కూసుమంచి మండల ఎమ్మార్వో కార్యాల వద్ద ధర్నా కార్యక్రమం ఉందని జూన్ 10వ తేదీన ఖమ్మం జిల్లా



కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉందని వీటిలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని యర్రా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి విద్యా వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని వ్యవసాయ కార్మికులకు కూలి బంధు పథకాన్ని ప్రకటించాలని కూలి బీమా సౌకర్యం కల్పించాలని. ఎండల వేసవికాలంలో అనేకమంది వడదెబ్బతో మరణించారని ఉపాధి పనుల వద్ద ప్రమాద కరమైన విషపురుగులు కరుస్తున్నాయని వాటి ద్వారా ప్రాణాలు కోల్పోతున్నారని వారికి ప్రభుత్వం ఎక్సిగ్రేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కూసుమంచి మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, అధ్యక్షులు చిట్టూరి వెంకటేశ్వర్లు, హరిలాల్, జివ్వాజి శీను, వెంకట్ నారాయణ, అరుణ ,విజయ లక్ష్మి , శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీలో కాటేపల్లికి దక్కిన అరుదైన గౌరవం

**కల్లూరు మే 20(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని మదిర రోడ్డులో నివాసం ఉంటున్న కాటేపల్లి రజనీకాంత్ కు అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ కమిటీని ఖమ్మం నగరంలో గల గోపాలపురంలోని అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఏబీఏపీ కార్యాలయంలో ఎన్నికలను నిర్వహించడం జరిగింది.ఎన్నికల అధికారిగా తమిళనాడు నుండి పాండవన్ వెంకటేషన్,రాష్ట్ర కోశాధికారి అయిన అబ్బర్వర్ బండి కట్ల శ్రీనివాసచార్యులు, ఈ సభకు ముఖ్య అతిథులుగా వ్యవహరించడం జరిగింది. అందులో భాగంగా అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఏబీఏపీ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కాటేపల్లి రజనీకాంత్ ని రెండోసారి ఎన్నుకోవడం జరిగిందని అతను తెలిపారు. అనంతరం కాటేపల్లి మీడియాతో మాట్లాడుతూ,నా సేవలను గుర్తించి రెండోసారి ఈ అవకాశం కల్పించిన జిల్లా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇటువంటి కార్యక్రమాలు రాబోవు రోజుల్లో మరెన్నో చేసి అందరితో అన్యోన్యంగా ఉంటూ ఆహర్నిశలు శ్రమిస్తానని ఆయన మీడియాతో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ కార్యదర్శిగా చిత్రా రవి కోశాధికారిగా చెరుకూరి కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని వారు తెలిపారు.దీనిలో ఖమ్మం జిల్లా నుండి ఎనిమిది బ్రాంచ్ ల సంఘం సభ్యులు,జాతీయ పిఆర్ఓ గంగి శెట్టి రాజా,రాష్ట్ర కార్యదర్శి టీవీ పుల్లం రాజు,జోనల్ సెక్రటరీ ఇస్లావత్ నగేష్,సభ్యులు కల్లూరు వాసులు మల్లాది బసవయ్య, సత్యం,ఆళ్ల వెంకటేశ్వరరావు, అప్పలనాయుడు,ఇతర బ్రాంచ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆళ్లకుంట

**అభినందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**కల్లూరు మే 24(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా కల్లూరు పట్టణానికి చెందిన మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడు ఆళ్ళకుంట నరసింహారావును నియమించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణపు శ్రీనివాస్ నియమించారు.ఈ నియామక పత్రాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఆళ్ళకుంట ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ అభినందించారు.ఈ సందర్భంగా ఆళ్ళకుంట నరసింహారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాయమయి దయనంద్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణపు



శ్రీనివాస్ కి,ధన్యవాదాలు తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,భాగం ప్రభాకర్ చౌదరి,ఎంపీటీసీ గోపిరెడ్డి,యాస శ్రీకాంత్ ,పెద్దబోయిన శీను,నల్లగట్ల కిషోర్,మేకల సాంబశివరావు(కాంగ్రెస్ సాంబ ),బొడ్డు ఉపేందర్ గౌడ్, బొల్లం రామారావు తరితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు కొనుగోలులో రైతులు అవగాహన కలిగి ఉండాలి-ఏవో ఎం రాధ.

**ముదిగొండ మే 24(ప్రజా జ్యోతి) :** వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు సరైన అవగాహన కలిగి ఉండాలని ఏవో మందుల రాధ అన్నారు. మండలంలోని వెంకటాపురం,మేడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయలలో శుక్రవారం పంటల సాగు విత్తనాలు కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతుల నష్టపోవద్దన్నారు.విత్తనాలు కొనుగోలు విషయంలో అవగాహన ఉంటే,భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని రైతులకు ఆమె సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు.బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెబ్టీ పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున, ఈరకం విత్తనాలను కొనడం,అమ్మడం,సాగు చేయడం నేరమన్నారు.పురుగుమందుల దుకాణదారుల అడ్రస్ పేరు,సీడ్ లైసెన్స్ నంబరు,జిఎస్టి నంబరు ఉన్న వారి వద్దనే విత్తనాలను కొనుగోలు చేసి విధిగా రసీదును పొందాలన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు రసీదుపై,విత్తన కంపెనీ పేరు, విత్తన రకంపేరు,లాట్ నెంబరు,గడువు తేదీ,డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు.గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదన్నారు.కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి,డబ్బాలపై సీలు ఉందా,లేదా అని సరిచూసుకోని,విత్తన ప్యాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలను పరిశీలించాలన్నారు.విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవడం వల్ల జన్యు,స్వచ్ఛత,మొలక శాతం



తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని ఏవో రాధ చెప్పారు. పురుగుమందుల దుకాణదారులు నకిలీ విత్తనాలు విక్రయించినచొ కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యదర్శి నాయిని వెంకటేశ్వర్లు,ఎస్కే సాహెబ్ అలీ రైతులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత బిఆర్ఎస్ అభ్యర్థికే.

**ఓటర్లను అభ్యర్థించిన జూపల్లి రాము.**



**కారేపల్లి, మే 24, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండల పరిధిలోని గ్రాడ్యుయేట్స్ ను కలిసి తమ అమూల్యమైన ఓటును రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేయగల సమర్థుడు రాకేష్ రెడ్డి అని, పట్టభద్రుల తరపున శాసనమండలిలో తమ గొంతు వినిపించాలంటే రాకేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

**కారేపల్లి, మే 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో తాటి కిట్టయ్య, స్వరూప ల రెండవ కుమారుడు తాటి సంతోష్ గత వారం రోజుల క్రితం ఈతకని వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో మునిగి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాదారం ఎంపిటిసి అయినటువంటి భాగం నాగేశ్వరరావు, రూప తాటి సంతోష్ దశదిన కర్మకు తాటి కిట్టయ్య కుటుంబానికి రూ10,000 వేలు, మాదారం కాంగ్రెస్ నాయకురాలు మొదు ఈశ్వరి రూ2000లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భాగం నాగేశ్వరరావు రూప అందుబాటులో లేనందువలన గుర్రం కిట్టు చేతుల మీదగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగళ్ళ సీతయ్య ,మూడు ఈశ్వరి, ఎల్లబోయిన గణేష్ . తిరుమలగిరి ప్రసాద్ , 1వార్డు మెంబర్ ఎల్లబోయిన అరుణ ,2 వార్డు మెంబర్ కల్తి రామారావు, గ్రామ పెద్దలు పూణెం వెంకట, నాలి మధు గారు,చీమల వెంకన్న , పూణెం ఎర్రయ్య , పబ్బుల శరత్ ,చీమల మంజు తదితరులు పాల్గొనడం జరిగింది.



# విద్యావంతుడు,ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించండి.

విద్యావంతులు ఆలోచించి బిట్స్ పిలానీలో ఉన్నత చదువులు చదివిన రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని నిరుద్యోగ భృతి, మహిళలకు ప్రతినెలా 2500, 100 కేజీల వడ్లబస్తా కు 500 రూపాయల బోనస్, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, 7500 రైతు భరోసా, కౌలు రైతులకు 12 వేల రూపాయలు తదితర హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యేటట్లు చూస్తామన్నారు. సండ్ర వెంకట వీరయ్య ఓడి పోవటం దురదృష్టకరమని నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేసేవారని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కన్న కలలను హరీష్ రావు ప్రాజెక్టులు,కాలువల ద్వారా రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా రాష్ట్రమంతా నీటి వసతులు కల్పించారన్నారు. విద్యావంతుడు ప్రజల పక్షాన పోరాడే రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణగణాలు వారి నేర చరిత్రను కూడా పరిశీలించి, ఆలోచించి పట్టభద్రులు ఓటు వేయాలని కోరారు. పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు అడ్డగోలుగా పూటకో మాట మార్చి చెబుతూ పాపం కడుపు నింపు కుంటున్నారన్నారు. పార్టీలకతీతంగా విద్యావంతులను, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తులను గెలిపించడం ఆనవాయితీగా వస్తుంది కాబట్టి ఇదే స్ఫూర్తితో విద్యావంతుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే వ్యక్తి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి కట్ల అజయ్ రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, మల్లూరు అంకమరాజు, రఫీ, చల్లగుండ్ల కృష్ణయ్య,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు,ఆయుబ్ పాషా,మిద్దె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల పాస్టర్స్ కమిటీ ఏర్పాటు.

**కారేపల్లి, మే 24, ప్రజా జ్యోతి:** ఏసుక్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరికీ ప్రేమ, అప్యాయతను నేర్పించారని, ఎదుటివారిని ప్రేమించేగుణం మనలో ఉండాలని పాస్టర్ కిషన్ లాల్ రాజపుత్, అన్నారు. సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో శుక్రవారం సింగరేణి మండల పాస్టర్స్ నూతన కమిటీనీ పోలంపల్లి ఆరాధన ప్రార్థన మందిరములో జాన్ ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీ నఫెలోషిప్ వ్యవస్థాపకులు మధు సుధన్ రావు,అధ్యక్షులుగా ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి విలియం కేరీ,గౌరవ అధ్యక్షులు ,గాడ్సన్, ఉపాధ్యక్షులుపాల్ రాజు,స్టీఫెన్ పాల్,సహాయ కార్యదర్శి జాన్ ప్రకాష్,జాషువా,ప్రచార కార్యదర్శిజయ రాజు, ఉపేందర్, కోశాధికారిమోషేలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాజపుత మాట్లాడుతూ మనమందరం వివిధ స్థాయిలలో నిరాశ నిరాశతో వ్యవహరిస్తా మన్నారు. జీవితం కోసం బేరంలో ఉన్న ఏకైక ప్లస్ ఏమిటంటే, ఒక స్పర్శ, ఒక చిరునవ్వు, ఒక సాంత్వన కలిగించే పదం దయగల వ్యక్తుల ద్వారా మనం మార్గంలో సేకరించడం. అటువంటి దయగల ఆత్మ మన జీవితంలో క్షణికమైన అంశం కావచ్చు, వారి దయ లేదా మాటలు మన మనసులో స్థిర స్థాయిగా నిలిచిపోతాయి అని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి మా వంతు కృషి చేస్తామని ప్రభువు దీవెనలు అందరికీ ఉండాలని తారతమ్యాలు లేకుండా అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# శేషగిరిరావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు..

**తల్లాడ, మే 24 (ప్రజాజ్యోతి న్యూస్):** ఖమ్మం డిసిఎంఎస్ మాజీ చైర్మన్, గంగాదేవిపాడు సొసైటీ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి రావు ఇటీవల అకాల మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం మిట్టపల్లిలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు రాయల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల వెంకట శేషగిరి రావు ఖమ్మం జిల్లాలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేశారని, ఆపదలో ఉన్నవారిని అండగా నిలిచారని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీ నామా నాగేశ్వరరావు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి నాయకులు దిరిశాల దాసురావు ఉన్నారు.



# పచ్చిరొట్టె ఎరువులు పంపిణీకి సిద్ధం.

**ఏవో ఎం రాధ.**

**ముదిగొండ మే 24(ప్రజా జ్యోతి):** వానాకాలం పంటల సీజన్ ప్రారంభం దశలో రైతులు మాగాని పంట పొలాల్లో చల్లేందుకు పచ్చిరొట్ట ఎరువులు రాయితీలో 250 క్వింటాలు ముదిగొండ సొసైటీలో అందుబాటులో ఉన్నాయని ఏవో ఎం రాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు,జనుము విత్తనాలు కావలసిన రైతులు భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ని కలిసి,ఆన్లైన్ కూపన్ తీసుకొని ముదిగొండ సొసైటీలో జీలుగు,జనుము విత్తనాలను తీసుకోవాలని ఆమె రైతులను కోరారు. జీలుగు విత్తనాల 30 కేజీల బస్తా రూ 1116,జనుము 40 కేజీల బస్తా,రూ 1448లకు విక్రయిస్తున్నట్లు ఏవో రాధ పేర్కొన్నారు.



# బంగారు పథకం సాధించిన సింహాద్రికి బి ఘన సన్మానం.



**చింతకాని మే 24 ( ప్రజా జ్యోతి ):** ఇటీవల జాతీయస్థాయిలో జరిగినటువంటి పరుగు పందెం పోటీలో బంగారు పతకం సాధించిన చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన చిట్టిపోగు వీరబాబు దేవమణి దంపతుల కుమారుడు సింహాద్రికి భారతీయ జనతా పార్టీ మండల యువమోర్చా అధ్యక్షులు కొండా గోపి, జిల్లా కార్యవర్గ సభ్యులు అనగానే రామారావు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండా గోపి మాట్లాడుతూ ఇటీవల ఫిట్ ఇండియా ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పరుగు పందెం పోటీల్లో జాతీయస్థాయిలో తమ గ్రామానికి పేరు తీసుకు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నాగులవంచ గ్రామ యువత ఎంతో చైతన్యవంతులైన వారిని, ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాల్లో కూడా చక్కటి ప్రతిభ కనబరిచారని, విద్యలోనే కాక క్రీడల్లో కూడా నాగులవంచ గ్రామం ముందంజలో ఉందని అన్నారు. మీలాంటి యువకులకు రానున్న రోజుల్లో మా వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు, యువమోర్చ మండల అధ్యక్షులు కొండ గోపి తో పాటు, అనగాని గోపి వంశీ, నారాయణ, హరికృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**ఏఐసీసీ క్రైస్తవ నాయకులు డిమాండ్**




**కల్లూరు మే 24 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి తన నివాస గృహం నందు గత 45 సంవత్సరాలుగా నివాసముంటున్న దైవజనురాలు పాతూరి కాంతమ్మ ఇంటి వద్దకి వచ్చే దారికి ఏర్పాటు చేసుకున్న దారీ గోడను దౌర్జన్యంగా పగల గొట్టి తీవ్ర మనస్థాపనకు గురి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐసిసి మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఏఐసీసీ క్రైస్తవ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా క్రీ.శే. అపోస్తులు సీమోను సతీమణి పాతూరి కాంతమ్మ ప్రధాన రహదారి వెంబడి నివాసముంటు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పరిసర ప్రాంతాలలో ఘనమైన దేవుని పరిచర్య కొనసాగించారు. పరిచర్య చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో 2018లో అపోస్తులు సీమోను మృతి చెందారు. తదనంతరం ఆయన సతీమణి కాంతమ్మ తన ఒంటరి కూతురితో పాటు ఆ గృహంలో నివాసం ఉంటూ దేవుని పరిచర్య కొనసాగిస్తున్నారు. ప్రజలను సన్మార్గంలో నడిపించే గొప్ప సేవకులుగా ఉన్న కుటుంబాన్ని 22 మే 2024న మంద అహరోను,బోయిని రూబేను, మట్టాడ జాకబ్ జాన్ మరి కొంతమందితో కలిసి కాంతమ్మ నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వచ్చి ఇల్లు ఖాళీ చేపిస్తామని బెదిరించి,దౌర్జన్యంగా సుమారు లక్ష 75 వేల రూపాయలతో నిర్మించుకున్న దారీ గోడను ధ్వంసం చేసి పడగొట్టారనీ వారు తెలియజేశారు. అన్యాయంగా దారీ గోడను పగలగొట్టి దైవజనురాలకు తీవ్ర నష్టం కలిగించడంతో నియోజకవర్గ ఏఐసీసీ క్రైస్తవ నాయకులు స్పందించి బాధితురాలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చర్చిలపై, చర్చి స్థలాలపై దాడులు చేస్తే సహించేది లేదని జరుగుతున్న దాడులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. పోలీసు వ్యవస్థపై,చట్టాలపై నమ్మకం ఉందని న్యాయం జరిగే విధంగా చట్టాలకు లోబడి శాంతియుతంగా పనిచేయి చుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనల పట్ల క్రైస్తవ సమాజం అంత శాంతియుతంగా ఎదుర్కొనేదుకు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఎవరైతే ఈ విధ్వంసానికి పాల్పడ్డారో ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మోదుగు ఒనేసిము,స్టీఫెన్, టి.సంజీవరావు,గద్దం యోహాను,దాసరి నతానియల్, టి. ఇశ్రాయేల్,అర్. తిమోతి,మోదుగు జాన్ పరంజ్యోతి,పి. దయాకర్, అధూరి రాజశేకర్,నారాయణ,జే. జాన్ పాల్,సందర్ రాజు,సుదీర్,ఐదు మండలాల క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి



**తిరుమలాయపాలెం, మే 24, ప్రజా జ్యోతి :** ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేంద్ర రెడ్డి గెలుపు లక్ష్యంగా మండల పరిధిలో ని బచ్చోడు, హస్నాబాద్ ఆయా గ్రామాల్లో పట్టు బధ్రుల ఓటర్లను బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేంద్రరావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ల పై నిరుద్యోగులు పట్టబధ్రులు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు ప్రేమేందర్ రెడ్డి విజయం నల్లేరు మీద నడకే నని అన్నారు ఇప్పటికే రెండు విడతలుగా ప్రచారం పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో పట్టు బధ్రులు మేధావులు ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన కోరారు బిజెపి కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బిజెపి కేంద్రంలో పది ఏళ్ల పాటు చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు శ్రీనివాస్, కొవ్వూరి సందీప్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దార మల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన మోటార్ సైకిల్ ఏడేళ్ల బాబు మృతి



**తిరుమలాయపాలెం, మే 24, ప్రజా జ్యోతి :** మండల కేంద్రమైన తిరుమలాయపాలెం కస్తూరిబాయ్ పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడేళ్ల బాబు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన బోలగాని రితీష్ కుమార్ గౌడ్ ఏడు సంవత్సరాలు తన అమ్మమ్మ గ్రామం అయిన ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి వేసవి సెలవుల నిమిత్తం వచ్చాడు శుక్రవారం తన మేనమామ కాసాని కరుణాకర్ పాలేరు సంతకు వెళ్లేటప్పుడు తన అల్లుడైన రితీష్ కుమార్‌ను తీసుకువెళ్లి తిరిగి వస్తుండగా తిరుమలాయపాలెం, చింతపల్లి మార్గమధ్యలో ఎదురుగా ఆగి ఉన్న కారును ఢీకొట్టడంతో రితీష్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి తన మేనమామ, మరొకరికి గాయాలు కాగా, తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు నితీష్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స జరుగుతుండగా తుది శ్వాస విడిచాడు వారి మేనమామ మరో వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని విచారించారు మృతిని బంధువులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి అర్తనాదాలు ప్రతి ఒక్కరినే కంటతడి పెట్టించాయి మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ శాఖ అధికారి. రాముడుగు వాణి**

**కూసుమంచి మే24 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం రైతులకు నకిలీ విత్తనాలు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని కోక్య తండా, చేగొమ్మ సంధ్య తండా గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రాముడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ఇంటింటికి తిరిగి విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కచ్చితంగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని, విత్తనాల బిల్లుపై రైతు పూర్తి పేరు, వారు కొనుగోలు చేసిన విత్తనం, కంపెనీ, వెరైటీ , లాట్ నెంబరు, గడువు తేదీ మొదలైన అంశాలను సరిచూసుకోవాలని తెలియజేశారు. ఈ బిల్లులను మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. రైతులు తొందరపడి ప్రత్తి గింజలను విత్తకూడదని , కనీస వర్షపాతం 60 మిల్లీమీటర్లు ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని సూచించారు. అదేవిధంగా మట్టినమూన పరీక్ష యొక్క ప్రాముఖ్యత, జీవన ఎరువులు ఉపయోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి లోతు దుక్కులు మొదలగు అంశాలపై రైతులకు వివరించారు. గంగ బండ తండా, కిష్టాపురం, లోక్య తండా, పోచారం, జుజ్జులరావు పేట, మల్లాయి గూడెం, లాల్ సింగ్ తండా, భగత్ వీడు, మంగల్ తండా గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని శాంతినగర్ లో ఇంటింటి ప్రచారం


**కల్లూరు మే 24(ప్రజా జ్యోతి):** ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం లో కల్లూరు శాంతినగర్ లోని పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి బ్యాలెట్ నమూనా పత్రాలతో ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొరకొప్పు ప్రసాద్,యంగల వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి బాబురావు,కిన్నెర మల్లయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేసిన పల్లా.....

**ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి**

**ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కంకణం కట్టుకోవాలి**

**పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు షేక్. నజీర్**



**తిరుమలాయపాలెం, మే 24, ప్రజా జ్యోతి :** ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని, దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సైనిడిల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు షేక్. నజీర్ పిలుపునిచ్చారు.

## తిరుమలాయపాలెం మండలానికి సీతారాం ప్రాజెక్టు నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న పాలకులను నిలదీయాలి

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**

**తిరుమలాయపాలెం, మే 24, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలానికి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న పాలకులను నిలదీయాలని తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి కొండ బాల కరుణాకర్ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కామేపల్లి, కారేపల్లి, గార్ల, ఏన్కూరు, డోర్నకల్, రఘునాదపాలెం, తిరుమలాయపాలెం మండల ప్రాంత ప్రజలను కల్లబొల్లి కబుర్లతో మీ దగ్గరకు స్థానిక సంస్థల ఓట్ల కొరకు వచ్చే నాయకులను నిలదీయాలని, మా సీతారామ ప్రాజెక్ట్ ఏమైందని? పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం తీవ్ర కరువు ప్రాంతం అని సీతారామప్రాజెక్ట్ నీళ్లు తీవ్రకరవు ప్రాంతమైన తిరుమలాయ పాలెం మండలానికి రాకుండా ఏవిదంగా అడ్డుపడుతున్నారో వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినదగ్గరి నుంచి ఉమ్మడి జిల్లాకి వచ్చిన నిధుల మొత్తాన్ని ఈ ఉమ్మడి జిల్లా లో పెత్తనం చెలాయించిన సత్తుపల్లి ప్రాంత నాయకులు వారి ప్రాంతానికే కేటాయించుకున్నారు తప్ప మన గిరిజన ప్రాంతాలైన ఏన్కూరు జూలూరుపాడు తదితర ఏ ఒక్క ప్రాజెక్ట్ ని తీసుకు రాలేదు, 2002 వ సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు సర్వే జరిపి 2003 వ సంవత్సరంలో బడ్జెట్ ద్వారా నిధులు పొంది రకరకాల మార్పు చేర్పులతో నలుగురు ముఖ్యమంత్రుల ద్వారా అశ్వాపురం దగ్గర



గోదావరి నది మీద నిర్మాణం జరుగుతూ ప్రస్తుతం జూలూరుపాడు దెగ్గరకు వచ్చినటు వంటి కాల్వను ఏన్కూరు, మీదగా కామేపల్లి కారేపల్లి మీదుగా గార్ల డోర్నకల్ , తిరుమలాయపాలెం మండలం లోకి ప్రవేశించి అక్కడ నుండి పాలేరు చెరువులో అనుసందానం కావలసి వున్నది, ఆ విదంగా చేసినట్లైతే ఏన్కూరు, కామేపల్లి, కారేపల్లి మండలాలో వున్న సాగు భూములు వున్న రైతులకు కూడ పంటలకు లాభం వుంటుంది, ఈ విధముగా మన ప్రాంతానికి రావలసిన కాల్వను గద్దల వలె తన్నుకు పోవాలని ప్రయత్నం చేస్తున్న వారి కుట్రలను వ్యతిరేకించండని వారు ప్రభుత్వం లో వున్నటువంటి మంత్రులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు లేని యడల తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష పోరాటానికి పిలుపు ఇస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశం లో వారితో పాటు నాయకులు కర్నాటి అశ్వనీకుమార్ , దొడ్డా క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**బి ఆర్ ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి.**

**తిరుమలాయపాలె, మే 24, ప్రజా జ్యోతి :** అన్యాయాన్ని ప్రశ్నిస్తానని స్వంత యుట్యూబ్ ఛానల్ పేపర్ పెట్టుకొని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులని ప్రజాప్రతినిధులను బెదిరించి అక్రమాలకు పాల్పడిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు, నిరుద్యోగులకు, సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూస్తూ మౌనం వహిస్తు అందరినీ మోసం చేసిన తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన ఎక్కడ పోరాడాడని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను వెలిగెత్తి సాటే పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే టిఆర్ఎస్ నాయకుడ, ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, ప్రశ్నించే గొంతుక, వివాధరహితుడు ఉన్నత విద్యావంతులు రాకేష్ రెడ్డి కి నిరుద్యోగ యువత మద్దతు ప్రకటించి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి అవకాశవాద రాజకీయనాయకులకు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.



## భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజి లో దళిత విద్యార్థిని మృతి కి కారణం అయినా వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలి, విద్యార్థిని కారుణ్యకు న్యాయం చేయాలి.

**కాలేజి యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోని కాలేజీ పర్మిషన్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ సోసియేషన్ డిమాండ్ చేశారు.**

**టీ ఎస్ ఎస్ ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**



**భద్రాద్రి మే 24 ప్రజా జ్యోతి క్రైమ్ ప్రతినిధి:** లిఈరోజు కొత్తగూడెం జిల్లా భద్రాచలం కేంద్రంలో రాష్ట్ర నాయకులు సత్యం మాట్లాడుతూ నిన్న భద్రాచలం పట్టణంలో ఉన్న మారుతి నర్సింగ్ కాలేజీలో జరిగిన సంఘటన అత్యంత దారుణమని తెలిపినారు. కాలేజీ హాస్టల్ లో విద్యార్థి పగిడిపల్లి.కారుణ్య మరణం,బాత్ రూమ్ లో జారి పడి విద్యార్థి మరణించిందని యాజమాన్యం చెప్పటం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని అని అన్నారు.కానీ సి.సి.కెమెరాలో మాత్రం బిల్డింగ్ పై నుంచి పడి చనిపోయినట్లు ఉన్నదని తెలిపినారు.కాలేజీ యాజమాన్యం మాత్రం దళిత విద్యార్థిని మరణాన్ని లెక్కలేని విధంగా వ్యవహరించి,మాట్లాడటం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని వారు అన్నారు. విద్యార్థి కారుణ్య మరణంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థి తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయాలని, కాలేజీ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని టీ ఎస్ ఎస్ ఎ ,నాయకులు కొరినారు.లేని ఎడల మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకూ, కాలేజీ యాజమాన్యం పై చర్యలు తీసుకునే వరకు అన్ని విద్యార్థి సంఘాలను ఐక్య పరిచి దశల వారీగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని టీఎస్ఎస్ఎ నాయకులు హెచ్చరించారు.